ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 18.10.2024 సమయం 07 .05 గంటలు

ముఖ్యాంశాలు

1. జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తూ పేదలు , అణగారిన వర్గాల సాధికారత కోసం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మలావి పర్యటనలో భాగంగా ఈరోజు రిపబ్లిక్ ఆఫ్ మలావి అధ్యక్షుడు లాజరస్ చక్వేరాతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు.

3. జార్ఖండ్ శాసనసభ ఎన్నికలలో భాగంగా , తొలి దశ పోలింగు జరిగే నియోజకవర్గాలలో ఎన్నికల నోటిఫికేషన్ ఈ రోజు విడుదలవుతుంది. తొలి దశలో 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది.

4. భారత్ -న్యూజిలాండ్ జట్ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ 3వ రోజు ఆట బెంగుళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో ఈ ఉదయం తిరిగి ప్రారంభమవుతుంది.

## PM-NDA CMs CONCLAVE

జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ పేదలు , అణగారిన వర్గాల వారికి సాధికారత కల్పించేందుకు కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. చండీగఢ్‌లో మోదీ అధ్యక్షత జరిగిన ఎన్‌డిఎ ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశం లో సుపరిపాలన, ప్రజల జీవితాలను మెరుగుపరిచే మార్గాలపై విస్తృతంగా చర్చించి నట్లు చెప్పారు . బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా , రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎన్డీయే కూటమికి చెందిన 17

మంది ముఖ్యమంత్రులు , 18 మంది ఉప ముఖ్యమంత్రులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రేసేతర ప్రభుత్వానికి అన్ని పార్టీలు హాజరైన తొలి సమావేశం ఇదేనని , మొత్తం ఆరు తీర్మానాలను ఆమోదించామని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా పేర్కొన్నారు. ఈ సమావేశానికి హాజరైన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మీడియాతో మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన భారతదేశం సంకల్పాన్ని నెరవేర్చడానికి వివిధ అంశాలపై ప్రధానమంత్రి తమకు మార్గనిర్దేషం చేశారని చెప్పారు.

**NSD**

**PREZ MALAWI VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మలావి పర్యటనలో భాగంగా ఈరోజు రెండవ రోజు రిపబ్లిక్ ఆఫ్ మలావి అధ్యక్షుడు లాజరస్ చక్వేరాతో ద్వైపాక్షిక సమావేశం , ప్రతినిధి బృందం స్థాయి చర్చలను నిర్వహిస్తారు. ముర్ము అక్కడి జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శిస్తారు. ఇదిలా ఉండగా, రాష్ట్రపతి నిన్న సాయంత్రం మలావిలోని భారతీయ ప్రవాసులతో సంభాషించారు. వికసిత్ భారత్ విజన్‌లో చురుగ్గా భాగస్వాములు కావాలని రాష్ట్రపతి భారతీయ సమాజాన్ని కోరారు.

**NSD**

**GOVT- ONLINE SCAM**

పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల ముప్పును పరిష్కరించడానికి "స్కామ్ సే బచో" ప్రచారం కోసం ప్రభుత్వం , మెటా కలిసి పని చేస్తాయి . న్యూఢిల్లీలో ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా, సమాచార, ప్రసార కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ... పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల భారీ నుండి ప్రజలను రక్షించడానికి "స్కామ్ సే బచో" ను ప్రారంభించినట్టు చెప్పారు. దీనిలో డిజిటల్ భద్రత , విజిలెన్స్ సంస్కృతిని , ప్రభుత్వ విధానాన్ని ప్రతిబింబిస్తాయని సంజయ్ జాజు చెప్పారు. 900 మిలియన్లకు పైగా ఇంటర్నెట్ వినియోగదారులతో భారతదేశం , డిజిటల్ ఇండియా కింద అనూహ్యమైన వృద్ధిని సాధించిందని తెలిపారు. కాగా, ఈ పురోగతి - సైబర్ మోసాల పెరుగుదలకు దారితీసిందని ,

గత ఏడాది 10 లక్షలకు పైగా కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ , హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ , సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్‌ల సహకారంతో మెటా కార్యక్రమాన్ని ప్రారంభించింది. పెరుగుతున్న స్కామ్‌లు, సైబర్ మోసాలను ఎదుర్కోవడమే దీని లక్ష్యం.

**NSD**

**JHARKHAND-NOTIFICATION**

జార్ఖండ్‌లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ ఈరోజు విడుదల చేస్తారు. ఈ దశలో 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. నామినేషన్ల దాఖలుకు ఈనెల 25 చివరి తేదీ. అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చు. ఈనెల 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 30 చివరి తేదీ. జార్ఖండ్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. రెండో దశ పోలింగ్ నవంబర్ 20న నిర్వహిస్తారు. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపడతారు. సీట్ల పంపకాలపై నిర్ణయం తీసుకునేందుకు ఎన్‌డిఎ, ఇండి కూటమి తమ మిత్రపక్షాలతో చర్చలు జరుపుతున్నాయి. ఈసారి బిజెపి ఎజెఎస్‌యు , జనతాదళ్ (యునైటెడ్), చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్‌జెపితో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తుండగా, జార్ఖండ్ ముక్తి మోర్చా - కాంగ్రెస్, రాష్ట్రీయ జనతాదళ్, సీపీఐ-ఎంఎల్ తో కలిసి ఎన్నికల్లో పోటీ చేయనుంది.

**NSD**

**DEBRAJ ROY DEMISE**

ప్రముఖ సినీ నటుడు దేబ్రాజ్ రాయ్ నిన్న కోల్‌కతాలో మరణించారు. దేబ్రాజ్ రాయ్ బెంగాలీ సినిమాలు, దూరదర్శన్ లలో ఎక్కువగా నటించారు. ఆయనకు ఆకాశవాణితో కూడా అనుబంధం ఉంది. దేబ్రాజ్ రాయ్ 1970లో సత్యజిత్ రే ప్రతిద్వంది సినిమాతో చిత్రరంగ ప్రవేశం చేశారు. మరుసటి సంవత్సరం , మృణాల్ సేన్ సినిమా - కలకత్తా 71లో తన అద్భుతమైన నటనతో ప్రాచుర్యం పొందారు. తరుణ్ మజుందార్, బిభూతి లాహా, తపన్ సిన్హా వంటి ప్రఖ్యాత దర్శకులతో కలిసి పనిచేశారు. సినిమాలే కాకుండా, రాయ్ DDK కోల్‌కతాకు ప్రముఖ న్యూస్

రీడర్, ఆకాశవాణి కోల్‌కతాలోని అనేక నాటకాలలో అతని గళం రేడియో ప్రేక్షకులను అలరించింది. దేబ్రాజ్ రాయ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కోల్‌కతాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు.

**NSD**

**EARLY- CM- మూసీ:**

తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించే ప్రాజెక్టుగా మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపట్టినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... మూసీ పరివాహక ప్రాంతాలపై 30కి పైగా బృందాలు అధ్యయనం చేశాయన్నారు. ప్రభుత్వం చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును ఆయన వివరిస్తూ... మూసీ ప్రాజెక్టు గురించి దుష్ప్రచారాలను ఎవ్వరూ నమ్మవద్దని వి జ్ఞప్తి చేశారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారనీ , వారికి మెరుగైన జీవితం అందించాలని ప్రభుత్వం భావిస్తోందనీ చెప్పారు. విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పిస్తుందని చెబుతూ , మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారని చెప్పారు. విప్లవాత్మక నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని , పేదలు ఎప్పుడూ దయనీయ స్థితిలో ఉండాలన్నదే కొందరి ఆలోచన అని విపక్షాలను ముఖ్యమంత్రి విమర్శించారు.

MSL

**CRICKET - IND NZ**

బెంగుళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో ఈరోజు భారత్-న్యూజిలాండ్ క్రికెట్ జట్ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ 3వ రోజు ఆట తిరిగి ప్రారంభమవుతుంది. 2వ రోజు ఆట ముగిసే సమయానికి, న్యూజిలాండ్ 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది . రచిన్ రవీంద్ర, డారిల్ మిచెల్ క్రీజులో ఉన్నారు. న్యూజిలాండ్ తరఫున డెవాన్ కాన్వే 91 పరుగులు చేశాడు. ప్రస్తుతం న్యూజిలాండ్ ఆతిథ్య జట్టుపై 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంతకుముందు భారత జట్టు తమ తొలి ఇన్నింగ్స్ లో 46 పరుగులకే ఆలౌటైంది. భారత జట్టులో రిషబ్ పంత్

20 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. యశస్వి జైస్వాల్ 13 పరుగులు చేయగా ,
ఐదుగురు భారత బ్యాటర్లు స్కోర్ చేయడంలో విఫలమయ్యారు.

**NSD**

**RESERVATION:**

రైళ్లలో ముందస్తు రిజర్వేషన్ల పరిమితి ప్రస్తుతం ఉన్న 120 రోజుల నుండి 60 రోజుల కు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది . ఈ కొత్త నిబంధన వచ్చే నెల నవంబర్ 1వ తేది నుంచి అమల్లోకి వస్తుందని రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, ఈనెల 31 వరకు చేసిన అన్ని బుకింగ్‌లు యధాస్థితిలో ఉంటాయి. విదేశీ పర్యాటకులకు 365 రోజుల పరిమితి విషయంలో ఎలాంటి మార్పు ఉండదని మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**SHUKLA MP-I 18.10.2024**

**PM-NDA CMs CONCLAVE**

Prime Minister Narendra Modi has asserted that the National Democratic Alliance (NDA) is committed to advancing national progress and empowering the poor and downtrodden. In a social media post after chairing a meeting of NDA Chief Ministers and Deputy Chief Ministers in Chandigarh, Mr. Modi stated that they had extensive discussions on good governance and ways to improve people's lives. BJP President JP Nadda, Defence Minister Rajnath Singh, and Home Minister Amit Shah also attended the meeting, which focused on national development issues. Discussions included the observance of the Samvidhan Ka Amrut Mahotsav. Around 17 chief ministers and 18 deputy chief ministers of the NDA alliance participated in the meeting. BJP National President Nadda noted that this is the first meeting of a non-Congress government attended by all parties, and a total of six resolutions were passed. Talking to the media, Uttarakhand Chief Minister Pushkar Singh Dhami, who attended the meeting, said they received guidance from the Prime Minister on various points to fulfill the resolve of developed India.

**CB/DIWAKAR/AKANKSHA/0415**

**SHUKLA MP-II 18.10.2024**

**PREZ MALAWI VISIT**

President Droupadi Murmu on the second day of her visit to Malawi as part of her three African nations is scheduled to hold bilateral meetings and delegation level talks with leadership of Malawi today. A report from our correspondent:

**(V/C- MAYUSHA)**

***President Droupadi Murmu will be holding bilateral meetings with the President of the Republic of Malawi Lazarus Chakwera today. Delegation level meetings will also be held today on various issues. The president will also visit the National war memorial and Mausoleum. Meanwhile the President had interacted with the Indian diaspora in a community event last evening.President urged the Indian community to continue to do good work and to be active partners in the vision of Vikasit Bharat. Mayusha for Akashvani News from Lilongwe.***

CB/MAYUSHA/LILONGWE/MAIL/0350

**SHUKLA:: AARTI MP-I 18.10.2024**

**JHARKHAND-NOTIFICATION**

The notification for the first phase of Assembly elections will be issued today in Jharkhand. Forty-three constituencies will go to polls in this phase on 13th of November. 25th October is the last date of filing of nominations. Candidates can file their nominations from 11 AM to 3 PM. Scrutiny of nominations will be done on 28th October. Last day for withdrawal of candidature is 30th of this month. Assembly elections in Jharkhand are being held in two phases. The second phase of polling will take place on 20th November. Counting of votes will be taken up on 23rd November. Our correspondent reports that both NDA and India alliance are engaged in hectic parleys with their allies to decide seat sharing formula. This time BJP will contest elections with AJSU, Janata Dal (United) and Chirag Paswan-led LJP. On the other hand Jharkhand Mukti Morcha will contest elections with Congress, Rashtriya Janata Dal and CPI-ML.

**KK LAL/JHARKHAND/MAIL/0448**

**SHUKLA MP-I 18.10.2024**

**GOVT- ONLINE SCAM**

Government and Meta have joined forces for the "Scam se Bacho" campaign to tackle the rising threat of online scams. During the launch of the campaign in New Delhi, Information and Broadcasting Secretary Sanjay Jaju delivered the keynote address, describing the initiative as a timely and essential step toward safeguarding citizens from the increasing danger of

online fraud. He emphasized that it reflects a whole-of-government approach to fostering a culture of digital safety and vigilance.

The secretary highlighted that India, with over 900 million internet users, has experienced extraordinary digital growth under the Digital India initiative. However, he cautioned that this progress has also led to a rise in cyber fraud, with 1.1 million cases reported last year.

This initiative by Meta is launched in collaboration with the Ministry of Electronics and Information Technology, the Ministry of Home Affairs, the Ministry of Information and Broadcasting, and the Indian Cyber Crime Coordination Centre. It aims to combat the growing menace of scams and cyber fraud.

**CB/SUPARNA/MAIL/0408**

**SHUKLA MP-I 18.10.2024**

**DEBRAJ ROY DEMISE**

Veteran actor Debraj Roy passed away at the age of 69 in Kolkata yesterday. He made significant contributions to Bengali cinema and Doordarshan and was also associated with Akashvani. Debraj Roy made his cinematic debut in Satyajit Ray's Pratidwandi in 1970, and the following year, he became a household name with his outstanding performance in Mrinal Sen's Calcutta 71. He collaborated with renowned directors such as Tarun Majumdar, Bibhuti Laha, and Tapan Sinha. Apart from films, Roy was a popular newsreader for DDK Kolkata and his voice captivated radio audiences in numerous dramas on Akashvani Kolkata as well. Debraj Roy had been suffering from kidney-related ailments and breathed his last at a private hospital in Kolkata.

**CB/S. MANDAL/KOLKATA/MAIL/0430**

**SHUKLA MP-II 18.10.2024**

**CRICKET - IND NZ**

In Cricket, the Day 3 of first Test match between India and New Zealand will resume this morning at M. Chinnaswamy Stadium in Bengaluru. At stumps on Day 2, New Zealand was 180 for 3, with Rachin Ravindra and Daryl Mitchell at the crease. For Kiwis, Devon Conway scored 91. New Zealand is currently leading by 134 runs against the hosts.

Earlier, Indian team was bundled out for a paltry 46 runs in their first innings. This is the third lowest Test score for India and also their lowest total in a home Test. For the hosts, Rishabh Pant was the top scorer with 20 runs. Yashasvi Jaiswal made 13, while five Indian batters failed to

score.